The Justice Party Ministry, headed by the Raja of Panagal, was frankly relieved to be rid of a thorn in the flesh. For, Reddy was one of the most articulate and effective spokesman on the Opposition benches and the Government was glad to have a troublesome man away from the political scene in Madras.

The naming of the new Vice-Chancellor was hailed by friends and admirers of Reddy, who knew his rich academic background and educational experience as the choice of the rich man for the right job, "A loss to politics and a gain to education," was the chorus of comment in the Press and among the public. "A gain to politics and a loss to education," quipped a cynical way in a nationalist English daily.

At a more serious level, these varying reactions lead us to the question: Was C. R. Reddy better as a politician or as an educationist? Not in terms of actual achievement, but in his intrinsic talent and uncalculated potentialities.

This ambivalence in the contemporary public mind is also vividly captured by Prof. K. R. Srinivasa Iyengar (in his learned introduction to "*Essays and Addresses*"). He recalls some people saying, in their characteristic, might-have-been manner: "You see, Reddy's real *forte* is in politics; there he would have achieved wonders, he would have gatecrashed the everest of achievement!"

But, when he did actually take an active part in politics in the early "Twenties, there were others who used to say, in an equally well-meaning way: "Oh, C. R. Reddy! He is

really cut out for leadership in education. The acerbeties and asceticisms of politics are not for him."

If he were to be guided by his admirers' conflicting wishes, rather than by his own instinct, should Reddy be a politician or an educationist? Actually, he was both, as far as his intellect and inclination were concerned. His resourceful mind comprehended both, not to speak of literature, with special reference to poetry and criticism. His intellectual life could well be described as a triple stream of poetry, politics and education. Here we are concerned with politics.

Before we discuss Reddy, the politician, and try to understand his political ideas, it will be useful to recall his political career, which was quite significant, though chequered. It was in 1920 that he resigned his post as Inspector-General of Education in Mysore, when he was still on the right side of 40, and left for Madras. It was not unnatural for a man of his equipment to have political ambitions. But the question is how he pursued them. 1812

That was the time when the Government of India Act, 1919, popularly known as the Montagu-Chelmsford Scheme (Montford Scheme for short) was being launched. "Dyarchy" was just born in Madras Presidency; and the Raja of Panagal as a leader of the Justice Party began to play a vital role in the 'transferred' half of the Government. Subbarayalu Reddiar was the first Chief Minister (who died soon in office). Ramalinga Reddy joined the ruling Justice Party, obviously hoping to play an important part in the affairs of the Presidency. But he did not have to wait too long for a disillusionment.

For a man, whose mind was full of the working of Cabinet Government in England, the picture that presented itself before him was a grotesque caricature, with struggle for places and jobbery of all kinds, dominating all else. He broke with the Ruling Party led by the Raja of Panagal, and in alliance with like-minded men in the opposition, moved a No-Confidence resolution against the Government. He said, in the course of his speech: "Appointments result in attachments, while disappointments lead to detachments."

Tel. 1812

The motion was lost, not unexpectedly, but the mover made his mark. Reddy the urbane Parliamentarian, the resourceful debater, the polished wit, established his place in the hearts of an informed, admiring public. It may almost sound like saying-the operation was unsuccessful, but the surgeon won the prize!

This was the first sojourn of Reddy in Provincial politics, lasting about five years. It may even be called Reddy's First Five-year Plan of Political Development, 1920-25. As in some other aspects of Reddy's career, this was notable more for its promise than for its achievement. The first start really proved a false start. Beginning from the Ruling Party, he gravitated to the Opposition and in due course found himself in the wilderness. The Government came to his rescue and the University project not only came in handy, but it stimulated his enthusiasm and engaged his resources to the full. It left him no time or scope for politics. It was the early stage of the University needing all his attention.

Reddy's second sojourn in politics started in 1930-31 at the time of the Salt Satyagraha in the Civil Disobedience by the Congress under the leadership of Mahatma Gandhi. It lasted till 1935 and can be called his Second Five-year Plan of Political Development. The country as a whole was in a ferment and the foreign bureaucracy was at its most vindictive and ruthless after the unequivocal rejection of the Simon Commission. Reddy was not the kind of non-political, insensitive, mercenary, educational administrator, unaffected by the events outside the University Campus.

Though a Constitutionalist by training, Reddy did not choose to sit idly by watching the reign of terror let loose by the bureaucracy to put down the Non-Cooperation Movement. He, therefore, resigned his Vice-Chancellorship as a protest. The impassioned letter that he addressed to his Chancellor, the Governor of Madras, remains a memorable document. It was hailed by the eminent journalist, Khasa Subba Rau, as "a classic of the country's patriotic literature."

In the course of his summing-up, Reddy wrote, outlining his stand :

> "...It is, I think, the clear duty of all Indians, irrespective of their political affiliation, to rally round and foil the attack. Even those who differ from the Congress have to recognise that it is the greatest laboratory of National character installed in India and it has taught Indians the art of organisation and discipline and spiritualised political agitation by inculcating the spirit of love and Non-violence.
>
> The sacrifices and sufferings of my countrymen and country women make it impossible for me to continue in my present position, I find the Vice-Chancellorship neither a pleasure nor honour in the midst of these agonies..."

During this period of patriotic fervour, Reddy did everything to promote the nationalist cause, delivering speeches, issuing statements on the RTC, N. C. M. and in all other ways, short of going to jail. In a moving tribute to the Mahatma (who incidentally was his target of attack many times, before and after this period), Reddy said :

> "Mahatma Gandhi appears to be more concerned with nation-building from within than constitution-building from London or Delhi. While others feast, he fasts...he is a man of sorrows, because ours is a land of sorrows..."

It was a pity that he was later to speak of the Gandhian philosophy of Satyagraha in very different terms. Was it due to a change of circumstances or change in Gandhi or change in Reddy? May be a bit of everything, but mostly of the last, according to some. It was also passing strange that a man who threw away the Vice-Chancellorship of a University without batting an eyelid, was soon eager to poke his nose in local politics. He was elected President of the Chittoor District Board in 1935, that too by the fluke of a decision by the drawing of lots.

He was also later returned to the Legislative Council. But there was not much to do, with the bulk of the Congress members keeping out of it.

Meanwhile, the Vice-Chancellorship of Andhra University fell vacant (with the departure of Dr. Radhakrishnan for England to take up his Oxford assingment) and Reddy was the natural choice. There was nothing much for him to do in politics, except occasional interventions in the Legislative Council until the war broke out in 1939.

The years, late 1939 to early 1945 could be described as the Third Five-year Plan in Reddy's Political Development. He was not in active party politics then, but there was a definite change in his political views, almost a right-about turn as far as Indian affairs were concerned. It was the war which brought this change about. Reddy honestly believed that unless Britain won the war, there would be dire disaster in store not only for Britain and her dominions, but for India and the entire democratic world. Even Congress leaders like Nehru and Rajaji hoped for the victory of Britain and her allies, but they all came to very different conclusions, on India's attitude to Britain and her war effort.

While Nehru finally fell in line with Gandhiji's followers in their individual Satyagraha in 1940 (to mark their non-cooperation with the war effort), Rajaji took a line of his own and parted company with Gandhi by August 1942. As for Reddy, he felt that India must support Britain's war effort, in her own interest. He became leader of the National War Front, and received the Knighthood in 1942, and along with it a lot of obloquy from the Congress ranks. He was very critical of the Congress attitude, which he thought was destructive and short-sighted. His reasoned appraisals of the changing political situation were made in his contributions to '*The Mail*' (under the pseudonyms, 'Indicus' and 'Politicus') and to the '*Twentieth Century*'.

For the duration of the War, he wanted Indian policy, especially the war effort, guided by a National Directorate,

on the model of the British War Cabinet, presided over by the Prime Minister, Winston Churchill. His pleas on this count fell on deaf ears as there was no rapport between the British rulers and the Congress leaders. But undaunted, he continued to throw new ideas on the political situation, the Indian Constitution, the Hindu-Muslim Problem, the position of the Scheduled Castes and allied matters to be dealt with before India could win her freedom.

He took the Congress to task for its monopolistic tendency in its insistence on being the sole representative of the minorities and authoritarian attitude in its refusal to share power with others and its intolerance of criticism from within or from without. But he was realist enough to grant that the Indian Federation envisaged under the Government of India Act, 1935, would vanish into thin air unless the Congress as the major National Party, chose to come in. He saw no reason why the Congress, which had accepted ministries in the provincial autonomy scheme and enjoyed exercising power in office should fight shy of the Federation.

As a liberal democrat, schooled in the British tradition, Reddy was severely critical of the Congress's intolerance, which he summed up in the words : "Those who are not with us are not only wrong, but sinful." A holier-than-thou attitude in modern parlance. He denounced the Congress High Command for its refusal to admit the Muslim League into Congress Cabinets, and thereby giving a handle to Jinnah to fan the flames of Muslim Communalism. He was among the earliest to assess the hardening influence of office on the psychology of Congress leadership.

In his own subtle and incisive analysis of Congress policies, before Independence, not untouched by sarcasm, Reddy identified three main characteristics :

1) Its nature as an army fighting British Imperialism ;

2) Its nature as a salvation army redeeming India and Mankind ; and

3) Its passion, acquired, since office acceptance, for an arithmetical as opposed to the ethnic federalism, demanded by the Muslims, with full powers to impose its will and policies unilaterally.

At a time when the Congress and the Muslim League were poles apart in their conception of minority interests, and were not on talking terms, as it were, Reddy proved one of the most sympathetic and articulate spokesmen of the Muslim point of view. He stood for the right of Muslim M L As and M L Cs to decide which organisation is the spokesman of the Muslims.

"Does the Congress seriously mean to swallow up the Princes and Muslims and all other organisations?", he exclaimed once at a reception at Woodlands in Madras. In his anxiety to avoid the catastrophe of partition he was never tired of counselling a spirit of compromise to the Congress leaders who turned a deaf ear to him. "My endeavour", he said more in sadness than in pride, "has always been for compromise, adjustment and preservation of unity at all costs, without which freedom could neither be won nor retained."

His basic ideas, canvassed in his speeches and writers of the years immediately before Independence, could be summarised under the following main heads:

1) Constitutional unity of the country; with an all-India State as the first in the order of possibilities;

2) A Central Government on the basis of Provinces and States, not populations;

3) Composite, irremovable cabinets follow as a consequence; and

4) Separation of powers and functions between the Legislative and the Executive.

Composite Cabinets in a pluralist society and a confederation to provide for regional variations were two of his favourite recurring themes, which he chose to express in

terms of a new political dialectic. His words can hardly be improved for brevity or brilliance:

"In a Non-party cabinet, party leaders cannot have a place and it will lack some amount of influence; in a coalition, all the ministers will be partymen and the academic mind and the princes will have no place; in the composite, party and non-party may be combined-If party is thesis, non-party anti-thesis, their composite is the synthesis!"

"Federal or unitary constitution is thesis; partition of country is anti-thesis; and confederation the available synthesis!"

1812

Synthesis is, in fact, what we in this country have been striving to achieve through the ages, in matters, religious, social and cultural, not to say political.

It is too late in the day now to speculate on what would have happened if the Reddy Formula had been considered and the Rajaji Formula had been discussed on merits. Suffice it to say that Reddy's emphasis had always been on Reason and Realism rather than on sentiment and emotion. Can a practising politician, then or now, do without appeal to emotion in a country such as ours with a high rate of illiteracy? He would feel himself seriously handicapped. But then Reddy was more of a political scientist than a politician as we understand the term nowadays.

"I am neither an optimist nor a pessimist, but a scientist", he would quip, in a gathering of admiring academics.

Reddy was too much of an individualist to allow himself to be put in the strait jacket of a rigid monolithic party machine. Nor had he the toughness and staying power or mass appeal to lead a party of his own. But he had the originality and intellectual resourcefulness of a political thinker and what is more, a sparkling wit and a gift of phrase, all his own.

ముసలమ్మ మరణం

Dr. CHALLA RADHA KRISHNASARMA M.A. M.Litt., Ph.D.,
Regional Secretary, Sahitya Akademi, Madras-18

ఆధునికాంధ్ర కవిత్వ చరిత్రలో ఒక ప్రత్యేకత సంతరించుకున్న కావ్యం ముసలమ్మ మరణం. తత్ఫలితంగా తద్రచయిత డాక్టర్ కట్టమంచి రామలింగా రెడ్డిగారు తెలుగు సాహిత్య చరిత్రలో చిర స్మరణీయు లయ్యారు.

ఆ కృతిలో చిన్నదైనా, ముసలమ్మ మరణం అంతస్తత్వంలో గొప్పది. అంకిత పద్యాలు కలుపుకుని అందులో 107 పద్యాలు అందాలు దిద్దుకున్నాయి. తన కాలపు కవుల వలె, కట్టమంచి వారు ఈ కావ్యాన్ని సంప్రదాయ బద్ధమైన కవితలో తీర్చి దిద్దారు. అయితే, ముసలమ్మ మరణం ఆ నాళ్లలో తెలుగు చూచిన కావ్యాలకు కొన్ని విషయాలలో భిన్నంగా కానవస్తుంది. అలా భిన్న మార్గాలు తొక్కడం వల్లనే, ఆ కావ్యానికి ప్రత్యేకత లభించింది.

ప్రబంధాలు, మహాకావ్యాలు, చిత్రకావ్యాలు మొదలైనవి పుంఖాను పుంఖంగా వెలువడుతున్న ఆ రోజుల్లో ఆ కోవకు చెందిన రచనకు త్రోసి రాజని, అందుకు విభిన్నమైన రచన చేసి కవి పండితుల ఆదరాభిమానాలు చూరగొనడం నిజంగానే అనల్ప విషయం. ఈ విశిష్ట గౌరవం కట్టమంచివారికి లభించింది. అయితే అటువంటి కావ్యం సంతరించాలనే ఉద్దేశంతో పట్టు పట్టి ఆయన రచనా వ్యాసంగానికి దిగలేదు. ఇది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన అనడం సత్య సన్నిహితం! అలాగే ఆ కావ్యం నవ్య కవితా విర్భావానికి దారి తీసిందనడమూ సత్య సన్నిహితమే!

కట్టమంచివారు చెన్నపురి క్రైస్తవ కళాశాలా విద్యార్థిగా ఉన్నరోజుల్లో, ఆ కళాశాలకు చెందిన శ్రీమదాంధ్రభాషాభిరంజనీ

Tel 1812

సమాజానికి పోషకులుగా ఉండిన సమర్థి రంగయ్య సెట్టిగారు ఏర్పాటు చేసిన బహుమాన కావ్య పద్ధతిని పురస్కరించుకుని ముసలమ్మ మరణాన్ని 1899 లో వ్రాశారు. రంగయ్య సెట్టిగారు గణిత శాస్త్రోపన్యాసకులైనా, ఆంధ్రభాషాభిమానులు! ఆయన సమకాలికులూ, అభిజ్ఞాన శాకుంతల నాటకాన్ని తెలుగు చేసిన తొలి రచయితలలో ప్రముఖులూ అయిన రాయదుర్గం నరసయ్యశాస్త్రీగారు సమర్థి వారిని ప్రశంసించిన తీరు ప్రశంసార్హం.

'శ్రీ యుత మిల్లరు సర్వ క
లా యతన సమృద్ధి రంగయ శ్రేష్ఠి సఖుం
డై యొప్పు నెవడు సర్వ
జ్ఞా యుత మస్తక కలాపహారి బుధ ధృతిన్.'

ఆ రోజుల్లో క్రైస్తవ కళాశాలను సర్వ కళాశాల అని వ్యవహరించే వారు. సాహిత్యరంగంలో కట్టమంచి వారిని ప్రోత్సహించిన విద్వత్కవులలో ఆ కళాశాలలో సంస్కృత పండితులుగా ఉండిన వేదం వేంకటరాయశాస్త్రీగారు ప్రముఖులు!

కావ్య రచనకు సమర్థి వారి బహుమాన కావ్య పద్ధతి ప్రేరణ కాగా, కావ్యేతి వృత్తానికి 'ఒకానొక త్రిలింగ దేశీయునిచే వ్రాయబడి, బ్రౌన్ దొరగారిచే ప్రకటింపబడిన 'అనంతపుర చరిత్రము' అనే గ్రంథం బహుధా ఉపకరించింది. అయినా కట్టమంచి వారు రస దృష్టితో కథలో కొన్ని నూతన కల్పనలు చేశారు. ఆ తర్వాత అంటే 1900 మార్చిలో, ముసలమ్మ మరణం ముద్రణ భాగ్య మంది వెలుగు చూడ గలిగింది.

స్త్రీల నుద్దేశించి తాను కావ్య నిర్మాణం కావించినట్లు కవి చెప్పుకున్నాడు. అందువల్ల ఒక పల్లెటూరి పడతి ప్రదర్శించిన త్యాగనిరతి యీ కావ్యంలోని ప్రధానాంశం కావడంలో ఆశ్చర్యం లేదు.

కథా గత విషయాలను దిఙ్మాత్రంగా నైనా తెలుసుకుంటే, ఆ త్యాగ నిరతి ఎలాంటిదో వ్యక్త మవుతుంది.

అనంతపురానికి దగ్గరలో బుక్కరాయ సముద్రం అనే గ్రామం ఉంది. ఆ ఊళ్లో ఒక చెరువు కుండపోతగా కురిసిన వానలకు చెరువు పొంగింది. గ్రామ ప్రజలు భయ భ్రాంతు లయ్యారు. అప్పుడు రెడ్లు, రైతులు ఆలోచించి పోలేరమ్మకు పొంగలి పెట్టాలని నిశ్చయించారు. చాటింపు వేయించారు. పొంగలి పెట్టి, జాతర చేశారు. అమ్మవారిని ప్రార్థించారు. అప్పుడు ఆకాశవాణి వినవచ్చింది.

'బసిరెడ్డికిఁ గడగోడలు
ముసలమ్మ యనంగ నొప్పు పుణ్యాంగన తా
వెస బలిగాఁ బోయిన మీ
కిసుమంతయుఁ గష్ట మెన్న డేలా కలుగున్ ?'

అది విన్న వాళ్లందరూ కంట తడి పెట్టారు. ముసలమ్మ కూడా విన్నది. తన ప్రజలకోసం ఆత్మ త్యాగానికి ఉద్యమించింది. మొదట్లో ఆత్మీయుల్ని విడిచిపెట్టి వెళ్ళడానికి తటపటాయించింది. చివరికి, ఎండా వానాకలిసిన ఆకాశంలా, ఆమె తన భర్తను సమీపించి, మనస్సులోని కోరికను మనవి చేసింది అయితే అతను అంగీకరించ లేదు. ఎలాగయితేనేం చివరికి అతన్ని అంగీకరింప చేసింది. అలాగే అత్తమామల్ని కూడా ఒప్పించింది. ఆ తర్వాత ముసలమ్మ సహర్షంగా వెళ్ళి చెరువులో మునిగిపోయింది; తన గ్రామ ప్రజల్ని కాపాడింది. అప్పటి నుంచీ ఆ చెరువుకట్టకు ముసలమ్మకట్ట అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. అంతే కాదు; ముసలమ్మకు గ్రామదేవత ఖ్యాతి కూడా లభించింది. ఇందులో వింత యేమీ లేదు. త్యాగమూర్తుల్ని సభక్తికంగా సంస్మరించడం అనాదిగా వస్తున్న మన సంప్రదాయం.

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో ప్రప్రథమంగా వెలువడిన కథా కావ్యం ముసలమ్మ మరణం. అందువల్ల కవితా సంప్రదాయాలలో

కవి సమయాలలో భిన్నత్వం కనిపిస్తుంది. శ్రీకారంతో ప్రారంభమైనా సంప్రదాయ బద్ధమైన కవితలో సాగినా ముసలమ్మ మరణం విషాదాంత కావ్యం. ఇలా కావ్యాన్ని విషాదాంతం చెయ్యడం మన ప్రాచీనాలంకారికులకు నచ్చని పని. ఎంత సంప్రదాయ విధేయులైనా, కట్టమంచి వారు నవ్యతకు బ్రహ్మరథం పట్టిన రచయిత. మన ప్రాచీనాలంకార శాస్త్రాల పట్ల ఆయనకి అంత ఆదరభావం ఉన్నట్లు కనిపించదు. 'అలంకార శాస్త్రములు ఆదేశించినట్లు విరచింపబూనుట తెలివి తక్కువ పని' అని తమ కవిత్వ తత్త్వ విచారంలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకోవడం అవసరం. ఆలంకారికుల్ని తృప్తి పరచడం కోసమే రచన చెయ్యడం అంత మంచిది కాదని ఆయన భావించి వుండవచ్చు. కాని కథాకథన దృష్టితో చూస్తే, విషాదాంతం చెయ్యడం వల్లనే కావ్యానికి ఎక్కడ లేని సహజత్వమూ, శోభా కలిగాయి. కావ్యం కనక విషాదాంతం కాకపోతే, సామాన్య గృహిణి ఆయిన ముసలమ్మ గ్రామ దేవత కాలేదు. ఆ నాటి కొందరు పండితుల సూచన ననుసరించి కట్టమంచివారు ఈ కావ్యాన్ని సుఖాంతం చెయ్యకపోవడం మన అదృష్టం! అది ఆయన స్వతంత్ర ప్రవృత్తినీ, నవ్యదృష్టినీ వ్యక్తం చేస్తున్నది. కాగా, కథాకథన దృష్టితో చూసినా, ముసలమ్మ మరణం నవ్యకవితా విర్భావానికి దారి తీసిందనడంలో విప్రతిపత్తి లేదు. అంతే కాక, సంఘశ్రేయస్సు కోసం ముసలమ్మ ఆత్మార్పణం చెయ్యడం వల్ల, ఆమె త్యాగానికి విశిష్టత యేర్పడింది. ఆమె త్యాగ బుద్ధిని కవి అభివర్ణించిన తీరు హృద్యం.

"జనులకు మేలొనరింపని
తను వేలా? కాల్పదగదా? తా నొక్కండై
తనవార లడల నేలా
గునఁ దల యెత్తికొని తిరుగగూడ నరునకున్."

అటువంటి నరుడు పుట్టనేల మరి గిట్టనేల? అని కూడా ప్రశ్నించాడు కవి. ముసలమ్మ త్యాగానికి ప్రధానకారణం ఇతరులకు మేలు చెయ్యాలనే ఆమె పెద్ద మనస్సు.

స్త్రీ పాత్ర చిత్రణకు ప్రాధాన్యం కల్పించబడిన కావ్యం ముసలమ్మ మరణం. ఇది కూడా ఆ కావ్య ప్రత్యేకతను ఇనుమడించింది. మన వాఙ్మయ లో స్త్రీ పాత్రకు ప్రాధాన్యం కల రచనలు బొత్తిగా లేవని చెప్పలేము కాని ముసలమ్మ మరణములో స్త్రీ పాత్రకు లభించినంత ప్రాధాన్యం మరి ఇతర కావ్యాలలో లభించలేదనడం అతిశయోక్తి కాదు. ఇందులో ఆద్యంతమూ ముసలమ్మను గురించే చెప్పబడింది. అందులోనూ కరుణరస ప్రధానంగా చెప్పబడింది. అప్పటమైన ప్రేమతో ప్రేమించే భర్త, ఆదరించే అత్త మామలు, కడుపున పుట్టిన తనయుడు, ప్రియమైన యిళ్ళు వాకిళ్ళు గ్రామ ప్రజలు అందరినీ విడిచిపెట్టి ఆత్మత్యాగానికి సంసిద్ధ అయిన ఆమె కథ కటికి గుండెల్ని కూడా కరిగిస్తుంది. అయితే తాను బలియై పోయి గ్రామాన్ని కాపాడిన ముసలమ్మ కథ మూఢ విశ్వాసాలను ప్రోత్సహిస్తున్న దని కొందరు ఆక్షేపించవచ్చు. కాని యిటువంటి కథలు నేటికీ ప్రచుర ప్రచారంలో ఉన్న విషయాన్ని మనం విస్మరించ రాదు. ఈ ముసలమ్మ కథను డా. చిలుకూరి నారాయణ రావు గారు 1937 లో 'ముసలమ్మ కట్ట' అనే పేరుతో గేయ కావ్యంగా రచించారు.[1]

ముసలమ్మ కథవంటి కథలు దేశంలో పలు ప్రాంతాలలో విన వస్తాయి. సామర్లకోట ప్రాంతంలో కామమ్మ కథ చెప్పుకుంటారు. ఇది కూడా కరుణరస ప్రధానమైన కథ. అలాగే బెంగుళూరు నగరాన్ని నిర్మించిన కెంపెగౌడుని కోడలు ఆత్మత్యాగం చేసి కోటను కాపాడింది. ఉత్తర కర్ణాటక ప్రజలు 'కెరెగె హార' (చెరువుకు ఆహారం) అనే జానపద గేయం పాడు కుంటారు. ఇందులో ఒక సీమంతిని విషాద గాథ కళ్ళకు కట్టినట్టుగా వివరించ బడింది.[2]

---

1. శ్రీ రావి నూతల శ్రీరాములు గారి వ్యాసం; ఆంధ్రపత్రిక, జనవరి 11 1981.
2. ఇంకా వివరాలకు శ్రీ రా. అ. జయంతిగారి వ్యాసం, సాహిత్య సమితి వ్యాసావళి, 1967.

ఈ కోవకు చెందిన కథలలోని ముఖ్యాంశం స్వార్థచింతన చంపుకుని ప్రజా శ్రేయస్సుకోసం ఆత్మ త్యాగానికి ఉద్యమించడమే. మహితమైన ఆ త్యాగశక్తి ముందు మిగిలిన విషయాలు సూర్యుని ముందు దివిటీల వంటివి!

అందరి వద్ద అనుజ్ఞ తీసుకుని ముసలమ్మ సహర్షంగా చెరువులో మునిగిన ఆ హృదయవిదారక దృశ్యాన్ని కట్టమంచి వారు మనస్సుకి హత్తుకునేలా వర్ణించారు.

'కన్నెఱ్ఱవారిన ఖరకరోదయ కాల
మల్లన మ్రింగు జాబిల్లి యనగ
జ్వాలదగ్ని శిఖలపై నెలనవ్వుతోఁ బోవు
ధాత్రీ మహాదేవి తనయ యనగ
కెందామరల బారు సుందర మగు లీల
నల్ల నల్లనఁ జొచ్చు నంచ యనగ
కాల మహాస్వర్ణ కారకుం డగ్నిలోఁ
గరగించు బంగారు కణిక యనగ

ప్రళయ కాలానల ప్రభా భానురోగ్ర
రంగదుత్తుంగ భంగ సంవ్రాతములకుఁ
గలఁక నొందక, దరహాస మలర, మంద
మందగతి బోయి చొచ్చెనమ్మగువ నీట

ఎంత మంచి వజ్రమైనా, సాన బట్టినప్పుడే అది కాంతులీనుతూ పతిభాసిస్తుది. అలాగే ఎంత మేలిమి బంగారమైనా అగ్ని స్పర్శ తగిలినప్పుడే దానికి కొత్త కాంతి వస్తుంది. అలాగే మానవుని శీలానికి క్లిష్ట పరిస్థితి గీటురాయి వంటిది. ఆ పరిస్థితిని పురస్కరించుకునే అతని శీలం వ్యక్త మవుతుంది. సంఘ శ్రేయస్సు నుద్దేశించి చెరువులో మునిగే ముసలమ్మను, కాలమనే స్వర్ణకారుడు అగ్నిలో కరిగించే

Office of the Curator
Govt. Oriental Manuscripts
14 FEB 19..
Madras-600 005

బంగారు కణికతో ఉపమించడం సరసంగా, సహేతుకంగా ఉంది. ఈ ఉపమ తెలుగు సాహిత్యానికి క్రొత్తదనవచ్చు. ఇంకా యిటువంటి విశిష్ట గుణాలు సంతరించుకున్న యీ కావ్యాన్ని కట్టమంచి వారు పందొమ్మిదేళ్ళ ప్రాయంలో వ్రాయడం ఆయన బహుముఖమైన ప్రతిభకు నికషోపలం !

కట్టమంచివారు ఒక చోట వ్రాస్తూ యిలా పేర్కొన్నారు. "......నాయికా నాయకులు సగమునకు సగముపలాయితులైరి! రాజులు రాణులును ప్రచ్ఛన్నులై యేమూలం దాగిరో యెందరడగిరో వెనకబడువారు లేరు, వెదకువారును లేరు. కలియుగాది నుండి యింత దాక జమకు ఖర్చుకు కాని సాధారణ జనులు నేటికి గదా గణ్యులైరి. ఇక ముందు పూజ్యు లగుదురు గాక !"

ముసలమ్మ మరణం ద్వారా ఒక సామాన్య స్త్రీ కావ్యత్వాన్నే కాక పూజ్యత్వాన్ని కూడా పొందింది! స్వార్థత్యాగానికి గల శక్తి యెటువంటిదో యీ రసవత్కావ్యం నిరూపించింది; సంఘశ్రేయస్సే మానవ జీవిత లక్ష్య మనే ఉదారాశయానికి ఈ కావ్యం బ్రహ్మరథం పట్టింది. ఇంతకూ సాంఘికేతి వృత్తంతో తెలుగులో వెలువడిన స్వతంత్ర కావ్యం ముసలమ్మ మరణం! తత్కర్త కట్టమంచి రామలింగారెడ్డిగారికి జోహార్లు !

Tel-1812

Dr. C. R. REDDY'S "KAVITWA TATWA VICARAMU"

Prof. GANDHAM APPA RAO

డాక్టర్ కట్టమంచి సర్వతోముఖ ప్రజ్ఞాధురంధరుడు. మానవ చరిత్రను బాగా అర్థం చేసుకున్న అర్థశాస్త్రకోవిదుడు. రాజనీతి శాస్త్రపారంగతుడు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన విద్యా వేత్తలలో ఒకడు. ఈ మేధావిని గూర్చి కళా ప్రపూర్ణ త్రిపురాన వేంకట సూర్యప్రసాదరాయ కవివరేణ్యుడు తన మొయిలు రాయబార కబ్బములో అత్యంత మనోహర రీతిని వర్ణించారు.

పెద్ద బుజ్జులు గల్గు పెదపెద్ద సభలలోఁ
దన మాటె మీఁదుగా గొనబుయుక్తులఁ బేర్చి
యెదబల్మినాఁచికొని యెలనవ్వులొలయించు
మాటకారి తనాన మేటియాగడు నరికి.

ఒకరు వోయిన దారి కొరగకుండఁ దనంతఁ
గడు స్వతంత్ర విశృంఖల విహార మొనర్చు
సముదార తరరాజన ప్రకృతి గల్గియును
నీతినెడ సేయని వినీతి సంపన్నునకు.

కోలారు గనులలోఁ గొమరారు జాళువా
తళుకులకు నెఱి మెఱుంగులు దిద్దు నచ్చంపు
బుద్ధి పెంపున మేలి విద్దెలకు నొడయఁడై
యసముగాంచిన కళారసికాగ్రగణ్యునకు

మరులేచు గడుసుఁ బడమటి బాస ప్రోయాలి
కులుకు కుందనపు బెళ్కు మెలఁకువల మరగియును
దల్లి బాసపొలంతి దయకు దవ్వయిపోక
కొలువ నేరిచిన యనుఁగుం దెనుఁగు బిడ్డనికి.

సుకవితాతత్త్వముం జూపి పింగళివారి
యాడుబిడ్డగు కైతపోడుములు వెలయించి
యల కళాపూర్ణోదయపుటమృత దీధితుల
మహి వెల్లి గొల్పిన విమర్శక వతంసునకు.

శ్రీత్రయీ తులిత సుకవిత్రయీ రచితమై
దయివాఱు తెలుఁగు పైదవ. ప్రాఁబలుకుఁ బొత్త
మెపుడుఁ బ్రాణముగఁ దానెంచి పఠియించుకొను
గ్రాంధిక సరస్వతీ కవితాభిమానికిని.

... ...
... ...

అతులాంధ్ర విశ్వవిద్యాలయోదయ సంప
దభివృద్ధి కారకుండగు నుపాధ్యక్షునకుఁ
గట్టమంచి సువంశ కలశాంబునిధి సుధా
కరుడైన రామలింగా రెడ్డి రాయనికి.

వందనాల్ వినయపూర్వకృతజ్ఞతావచో
మందార నవ పుష్ప మాలామరంద
నిష్యంద తుందిల రసజ్ఞేందిందిరానంద
మందిరాయిత మత్సమభివందనాలు.

ఈ నాడు నేను మాట్లాడ వలసింది ఆతని కవిత్వతత్త్వ విచారం గూర్చి.

"కవికుల బ్రహ్మఁదిక్కన గణనఁ జేసి
సూరనార్యుని భావంబు సొంపుపొగడి
వేమన మహాత్ము సహజ విద్యా మయాత్మ
మ్రొక్కి కవన మొనర్పంగ బూనినాడ."

అన్నారు.

దీన్నిబట్టి ఆంధ్రసారస్వత ప్రపంచంలో డా. కట్టమంచికి అత్యంత ప్రియులైన మహాకవులు తిక్కన, సూరన, వేమనలు అని తెలుసుకుంటున్నాం.

ఆంధ్రవాఙ్మయ ప్రపంచాన అనేక విధాలైన విమర్శనపద్ధతులు కాన వస్తున్నాయి. కొందరు అలంకార శాస్త్రాన్ని ముందు పెట్టుకుని రసచర్చ అంటూ కావ్యాల్ని విమర్శిస్తుంటారు. కొందరు కావ్యాల్లోని గుణాలు మాత్రం చెబుతూ, దోషాలపట్ల ఉదాసీనంగా ఉంటారు. మఱి కొందరికి సంప్రదాయాలు, పూర్వ జన్మ వృత్తాంతాలు తప్ప మరేవి కావ్యాల్లో కన్పించవు. నవీన దృక్పథం అంటూ కొందరు తమ అభిప్రాయాల్ని, అభిరుచుల్ని, ఆశయాల్ని కవుల మీద రుద్దుతుంటారు. భాషాచ్ఛందస్సులకు, పదబంధాలకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్తమ కావ్యాలుగా నిరూపిస్తూంటారింకొక వర్గం. ఇటువంటి విమర్శల్ని ఎన్నింటినో చూస్తుంటాం.

నిజంచెప్పాలంటే, విమర్శకుడు కవి కంటె పండితుని కంటె గొప్పవాడు. ఈతనికి సత్యదృష్టి, సహృదయత్వం ప్రధాన గుణాలు. ధైర్యంగా మంచి చెడ్డల గూర్చి చెబుతాడు. సంకుచిత దృష్టితో వేటిని చూడడు.

డాక్టర్ కట్టమంచి ఈ కోవకు చెందిన ఆంగ్ల సాహిత్య ప్రభావితుడైన సద్విమర్శకులు. తన విమర్శనలో పూర్వాలంకారికులు చెప్పిన మాటలు, ఉదహరింపక పోయినా ప్రాచీన సాహిత్యపు మర్యాదల్ని బాగా ఎరింగిన నవీనులు. భాషా విషయంలో గురజాడ విప్లవాలు తెచ్చినట్లు డా. కట్టమంచి సాహిత్య విమర్శనలో విప్లవం తెచ్చారు. ఈతని విమర్శ వాస్తవిక దృష్టికి పట్టుకొమ్మ.

కవిత్వతత్త్వ విచారం 1914 వ సంవత్సరమున ప్రప్రథమంగా ప్రచురింపఁబడింది. సూరన కళాపూర్ణోదయంతోపాటు ప్రభావతీ ప్రద్యుమ్నాన్ని కూడ విమర్శించారు. వాటిని పురస్కరించుకుని భారత

భాగవత రామాయణాలను, వసుచరిత్రాది ప్రబంధాలను పరామర్శించారు. ఈ సూత్రాలలోని మాటలు బాలవ్యాకరణంలోని సూత్రాల్లాగ ఉంటాయి. పాఠకలోకాన్ని భావాంబరవీథిని విహరింప చేస్తాయి అందుచేతనే కాబోలు-

“అంబనవాంబు జోజ్జ్వల కరాంబుజ శారద చంద్రికా
డంబరచారుమూర్తి ప్రకటస్ఫుట భూషణ రత్నరోచిరా
చుంబిత దిగ్విభాగ శ్రుతి సూక్త వివిక్త నిజప్రభావ భా
వాంబరవీథి విశ్రుత విహార ననుం గృపజూడు భారతీ !”

అనే ఎత్తిన పద్యాన్ని ఉదాహరించారు.

భావనాశక్తి :

“భావనాశక్తి యనగా విషయముల మనస్సులో ప్రతిబింబించునట్లు చేయు సామర్థ్యము. ఒక్క ప్రతిబింబించుట యననేల. ప్రత్యక్షముగ నవతార మెత్తునట్లు చేయుట......ఇట్టి భావనాశక్తి కలవారే మహాకవులు. అట్టివారు వ్యాకరణమునకు భంగము కల్గించిన నేమి? వచనమున వ్రాసిన నేమి......వ్యాకరణము, యతి ప్రాసములు అన్నియు తప్పక కుదిరినను భావనాశక్తి లేని యెడల నట్టి పాండిత్యము జీవము లేని యాకారమువలె జడంబుగ గాన్పించును.... ... ...
... ...
... ...రేయింబవలును వ్యాకరణములను, నిఘంటువులను, ప్రాచీన కావ్యములను వల్లించుచుండుట చేత నూనెకు నష్టియే కాని కవితకు పుష్టి లేదు. తన మనసున నెన్నియో భావములు ప్రభవిల్లకున్న నితరుల మనసులో భావములుప్పతిల్లఁ జేయుట యెట్లు?

“... ... ...
... ...”

భావనాశక్తి నుద్దీపింపఁ జేయు ప్రకృతి భావ తైష్ణం :

“మనుష్యుల మనంబులతో నిరంతర సంయోగముం దాల్చిన ప్రకృతులు మూడు గలవు.

1. ఆలోచనలు : [కార్యకారణములం గూర్చి విచారణ చేయుట, వస్తుస్వరూపము నిర్ణయించుట]
2. భావములు : అనగా మనోవికారములు ఉదా. కామక్రోధాలు, ప్రేమ, పశ్చాత్తాపము, దయ, దాక్షిణ్యము మొదలగు చిత్తసంచారములు.
3. సంకల్పములు : అనగా నేదైన నొక దానిని సాధింప వలయునని ప్రతిజ్ఞ పూనుట. ఈ మూడు శక్తులలో భావనాశక్తి నధికంబుగ విజృంభింపఁ జేయునవి భావములు.”

భావనా శక్తికి ప్రతిబింబాలని చెప్పదగు కావ్యాలు వేమన పద్యాలు. పల్నాటి వీర చరిత్ర, నాగమ్మ కథ, బొబ్బిలి కథ మొదలైనవని చెప్పారు. వీనిలో పాండిత్య ప్రభావం చాలా తక్కువైనా హృదయాన్ని అల్లల నాడించే భావనాశక్తి మిక్కుటమన్నారు. ఈ మాటలు సత్యసమ్మతాలు.

కవి ఋషితుల్యుడని మన పూర్వాలంకారికులు చెప్పారు. అతడు పంచేంద్రియాలను మర్చి, భావనాలోకంలో విహరిస్తూంటాడు. ఈ సందర్భంలో పోతన్నగారి గజేంద్రమోక్షంలోని పద్యం జ్ఞప్తికి వస్తుంది.

“లోకంబులు లోకేశులు
లోకస్థులుఁ దెగినఁదుది నలోకంబగు పెం
జీకటి నెవ్వడు వెలిఁగెడు
నేకాకృతితోడ నతని నే సేవింతున్.”

కవితా సరస్వతి ఏకాకృతి వెలుగుతూ సాక్షాత్కరిస్తుంది. భావావేశమే నిజమైన కవిత్వం. డా. రెడ్డిగారి భావనాశక్తి నిర్వచనంతో

నేనేకీభవించలేను. భావనాశక్తి అంటే 'భావముయొక్క శక్తి' దీనినే ఇంగ్లీషులో (Power of Imagination) అంటారు. వీరు విషయములు మనస్సులో ప్రతిబింబించు సామర్థ్యమన్నారు. దీని లీలల గూర్చి విపులంగా చెప్పారు.

అలంకారాలు : కావ్యం అలంకారం చేతనే శోభిస్తుందనీ, సర్వం అలంకారమే అనీ అన్నారు పూర్వాలంకారికులు.

"కావ్యశోభాకరాన్ ధర్మాన్ అలంకారాన్ ప్రచక్షతే..."
(కావ్యాదర్శం)

"అంగీకరోతి యః కావ్యం శబ్దార్థా వానలం కృతీ
అసా నమన్యతే కస్మాత్ అనుష్ణ మనలం కృతీ"
(చంద్రాలోకం)

అగ్నిలో వేడిలేదని అంగీకరించడం ఎంత అస్వాభావికమో అలంకారాలు లేని శబ్దార్థాల్ని కావ్యం అనడం అంతస్వభావికం అన్నాడు. చంద్రాలోక కర్త జయదేవుడు. దీన్నిబట్టి పూర్వాలంకారికులకుగల అలంకారాల మీది పిచ్చి మనకు అవగతమవుతుంది.

రామలింగారెడ్డిగారు వీటిని దృష్టిలో పెట్టుకుని ఇలా అన్నారు.

... .

మన వారు అలంకారముల యెడ అమితాతురతఁ గొన్నవారు కాఁబట్టి యొకటి రెండు కారణముల జూపుట యావశ్యకము. శిల్పములకు వర్ణనము అప్రధానము. కాదనువారు ఎవరును లేరు. ప్రతిమలను జిత్రించువారును. విగ్రహములఁ దీర్చువారును పరిస్ఫుటముగ నాకృతుల నెదుర నిల్పనేర్తురు గదా! అయిన నట్టిచో వారు పోలికలం దెచ్చి చూపి పరిష్కరించుట కవకాశ మెక్కడిది? గద్య పద్యములను శిల్పమునకుం జేరినవే. కాన నిందును సాదృశ్య ప్రతిపాదనము విడువరానిది గాదనుట యసరి. మఱియు భావములు తీవ్రముగఁ జెలరేగు నవుడు

వాని యుద్భవోద్రేకములకు హేతువులగు వస్తువులం దప్ప నితరముల యెడ దృష్టిపారుట యసంభవము. మనసు చెలరేగినపుడు ఆలోచనకుం బూనుట యౌచిత్య భంగమునకు ముఖ్యకారణము కావుననే మనవారు కోపము వచ్చినపుడు 1, 2, 3 ఎంచుమని చెప్పుదురు. చూడుడు. భీమసేనుఁడు దుర్యోధనుని జూచినాఁడుపో! అపుడు సింహము మదేభముపైఁ జెలఁగినట్లు, డేఁగ పావురము మీఁద వాలిన మాడ్కి, ఇంద్రుడు వృత్రాసురుని మార్కొను విధమున, బల్లి చీకటీగపై గవిసిన కరణిని ఇత్యాద్యుపమలు భీమసేనునికిఁ దట్టునా? "క్రోధంబప్రతికారమై హృదయముం గుదించు" నవసరమున నిట్టి దూరపుటాలోచనలకుఁ దావెక్కడిది? ఒకవేళ అరమైలు దూరమునఁ జెట్టు చాటునఁ బొంచి చూసెడు కవులకైనఁ దోచునా? తోఁపవని నా నమ్మిక. ఏలన భీమసేనుని జూచి వణఁకుచుందురు గాన! కావున కథాంశము సాక్షాత్తుగ సమీపమున నడచినట్లు భావనాశక్తి బలంబుచే స్ఫురించనేని దూరపు సంబంధముగల బలాత్కృతాలంకారములకుఁ దావుండదు. సాదృశ్యములలోఁ గొన్ని సహజములును, అనివార్యములును. అవి తమంతటన యే ప్రయాసమును లేక వచ్చిన యెడఁగదా సందర్భముతో గలిసి మెలసి యుండును.... ... ...
... ...
... ..."

1812

ఈ మాటలు అత్యంత సమంజసాలు. భావుకుడు ఒక విషయాన్ని గూర్చి ఆలోచనా నిమగ్నుడైనప్పుడు అతడు భావను వెతకడు, అతని దృష్టి అలంకారములవైపు అసలే వెళ్ళదు. "నేనే వచ్చెద నేను వచ్చెదనని అతని హృదయగతమైన భావ భావాలతో గంతులు వేసుకుని సాక్షాత్కరిస్తుంది. అదే నిజమైన కవిత్వం. ప్రయత్నపూర్వకంగా చమత్కారాలు చేర్చడం, అలంకారాలు అమర్చడం నిజమైన కవిత్వం కాదు.

అలంకార శాస్త్రజ్ఞులు చెప్పిన కృత్రిమ భాషా కావ్యాలు పండితులకు తప్ప భావుకులకు కావ్యామృత రసపానం కల్గించ లేవు.

వేమన్న గొప్ప పండితుడు కాడని అందరికీ తెలుసు. అలంకార శాస్త్రాల్లో ఏమీ పరిచయం లేని కాపు కవి యని అందరూ ఎరిగే ఉన్నారు. కాని అతని పద్యాల్లో పలుచోట్ల దృష్టాంతర, నిదర్శన, ఉపమ, కావ్యలింగం మొదలైన అలంకారాలు కన్పిస్తాయి. వాటిని గూర్చి 'వేమన సర్వజ్ఞులనే' నా గ్రంథంలో వివరించాను.

అలంకారాల గూర్చి కవి గట్టిగా ఆలోచించ నవసరం లేదు. ఆతనికి తెలియ కుండా అవే కవితలో చేరుతూంటాయి. డా. కట్టమంచి వీటిని గూర్చి ఎంతో దూరం చెప్పారు. మహాకవులైన కవిత్రయం, అందులో ముఖ్యంగా తిక్కన అలంకారాల్ని గూర్చి ఎక్కువగ బాధ పడ లేదని కొన్ని ఉదాహరణలు చూపించారు. ఆలంకారిక శైలి యందు అభిమానంగల శ్రీనాథుడు కూడ నిరలంకారశైలిలో అక్కడక్కడ వ్రాసిన పద్యాలు అత్యంత మనోహరంగా కన్పిస్తాయి. ఉదా.

భీమఖండం	4— 95
కాశీఖండం	3— 32
	5—130 చూడండి

డాక్టరు రెడ్డిగారు అలంకారములనావశ్యకములని చెప్పటం బాగులేదు. కవి అలంకారాల గూర్చి ప్రయత్నించ నవసరం లేదంటే సరిపోతుంది.

ప్రబంధాలు - వసు చరిత్ర :

డా. కట్టమంచిప్రబంధ సాహిత్యాన్ని, అందులో ముఖ్యంగా కొన్ని ప్రబంధాల్ని తీక్ష్ణంగా విమర్శించాడు. అందమైన పదబంధాలు, చమత్కారాలు, కల్పనా విశేషాలు, నగ్నశృంగార వర్ణనలు మాత్రమే కవిత్వమని భావించే ప్రబంధ కవుల్ని ఈతడు మెచ్చుకో లేదు. ప్రబంధాలు ఉభయ భాషాకోవిదులకు తప్ప సామాన్యభావుకులను అలరింపజేయవన్నారు. కథ ప్రాచీనంగాను, వర్ణనలు నవీనం

గాను ఉన్న ప్రబంధాలు సానపట్టిన జాతిరత్నాలవలె నిగనిగలాడునని రామరాజ భూషణుని అభిప్రాయం.

ఈ అభిప్రాయం ప్రకారంగా ఆతడు వసుచరిత్రను నిర్మించాడు. ఈ సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే కళాపూర్ణోదయం కావ్యాల్లో చేరదు. అది కేవలం కల్పిత కథే కదా !

డాక్టరు రెడ్డి వసుచరిత్రలోని లోపాల్ని సహేతుకంగా విమర్శించారు. ఇందలి గుణవిశేషాల్ని కొనియాడారు.

వసుచరిత్రలో చమత్కారం తప్ప హాయి లేదన్నారు. ఇందలి వర్ణనలు కథా వేగాన్ని అడ్డుతున్నాయన్నారు. అసలు కథే లేదే, కథా వేగ మెక్కడిది అని ఆక్షేపించదరేని నాకు సమ్మతమేనని చమత్కరించారు. ఈ మాటలోని సత్యాన్ని గమనిద్దాం.

శుక్తిమతిని బలాత్కరిస్తున్న కోలాహల పర్వతాన్ని వసురాజు గోటనెగమీటుతాడు. దానివలన ఆతనికి ఇంద్రుడితో స్నేహం ఏర్పడుతుంది. అప్పటికి అతని వయస్సు ఎంత ఉంటుందంటారు ? కనీసం పాతికేండ్లయినా ఉండవచ్చు కదా ! తరువాత శుక్తిమతి గర్భం దాలుస్తుంది. నవమాసాలు నిండేక గిరికను కంటుంది. గిరిక పెద్దదవుతుంది. నిండు యౌవనవతి, శ్యామ అయింది. (యౌవన మధ్యమున నుండు నాయిక శ్యామ) అంటే 18 ఏండ్లయినా గిరికా దేవికి ఉండవచ్చు కదా ! అప్పటికి వసురాజు వయస్సు 25 + 18=44. వీరి మధ్య ప్రణయం. సరే ఇక్కడ దుష్యంతుని జ్ఞాపకం తెచ్చుకొని ఊరుకొందాం.

మనుచరిత్ర కాబాధ లేదు. దేవమనుష్యలోక సంబంధాలున్నా కథ అంత బాధా కరమైంది కాదు. వరూధిని కొంచెం ప్రౌఢ నాయికగా కన్పిస్తుంది. ప్రవరాఖ్యుడు చిన్నవయస్సులో ఉన్నట్లు తెలుసుకుంటున్నాం. వీరి ప్రణయం రసాభాసమైనా మాయాప్రవరాఖ్యునితో కొంత లోపం తీరింది.

వసుచరిత్ర కథ తమాషాగా ఉంటుంది. నదీపర్వతాల సంగమం, వారికి గిరిక పుట్టడం, ఆమె పెరిగి పెద్దది కావడం ఈ కాలం నాటి చిన్న పిల్లలు కూడ ఈ కథ విన్నప్పుడు నవ్వక మానరు. ఈ కథ

భారతంలోనిది, అది రామరాజ భూషణుని తప్పుకాదన్నా అతడు "ఆద్య సత్కథల్" అని చెప్పి తృప్తి పొందినా, కృత్రిమం కృత్రిమమే కదా ? ఈ బాధ పడలేక సహృదయులు కొందరు ఈ కథను వేదాంత పరంగా చెబుతుంటారు. మరికొందరు రాజు ప్రజాహిత కార్యాలకు సుక్తిమతిని కోలాహల సర్వతం బారి నుండి తప్పించాడని చెబుతారు. సంతోషం. దీన్ని వదలివేద్దాం.

వసుచరిత్రలో మొదటి నుండి చివరివఱకు వర్ణలన్నీ కృత్రిమంగా ఉంటాయి. సంస్కృతాంధ్రాలలో, అలంకార శాస్త్రాలలో ప్రవేశ ముంటే తప్ప ఇవి అర్థం కావు. పాఠకుని అనుభవాలు కథలో కన్పించనినాడు, ఉత్కంఠ దీపింపచేయనినాడు రసనిష్పత్తి ఎట్లా కలుగుతుంది ?

వసుచరిత్రకారుడు తన అసాధారణకల్పనా శక్తి చేత ఈ భాషా కావ్యాన్ని సృష్టించాడు. వసుచరిత్రలోని సామ్యములు వస్తు స్వభావములంబట్టి తటస్థించినవి కావు. మఱి నామాది భాషాశక్తిచే కృతకములైనవి. శ్లేషచే నుత్పత్తికి వచ్చునలంకారములవలె గొడ్డువారిన నీరసభావములు వేఱొండు లేవు.

పాశ్చాత్యుల శృంగార వర్ణనము :

స్త్రీల గుణగణములను శ్లాఘనతో వర్ణించుట పాశ్చాత్యులసదాచారము. ఏలననగా - గుణగణములు గణింపక ఆకారమును మాత్రము చూచి వలపుగొనుట ఆజనములలో అభావ్యము. కావున స్త్రీ పురుషులు ధారాళముగ ఒండొకరితో కలసి మెలసి ఉందురు. కావున రూపమునకు తళుకు తక్కువ. ఇక వలపు జనింపవలెనన్నచో నడవడి, చరిత్ర, చదువు, సద్గుణములు... కావున నాయికానాయకులకు ఇవియే ఉద్దీపన విభావములు. వీనినే శృంగార కావ్యములలో వర్ణించుట ముఖ్యము.

పాశ్చాత్యుల శృంగార వర్ణనమును గూర్చి విపులంగా చెప్పిన మాటలన్నీ సత్యనమ్మతాలే. కాని చెప్పేవిధం కొంచెం Blunt గాను, అతిగాను ఉంది. "నా యెరిగినంత వరకు స్త్రీ సుగుణాలకు ప్రాధాన్యమిచ్చే

Acc 24451 Tel 1812

వర్ణనలు మన సాహిత్యంలో కంటె పాశ్చాత్య సాహిత్యంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అటువంటి వర్ణనలవల్లనే సాహిత్యం యొక్క గొప్ప తనం ప్రకాశిస్తుంది, అదే నిజమైన కావ్య ప్రయోజనం." అంటే బాగుండేది. డా॥ రెడ్డి ఏ విమర్శ చేసినా దుమ్ము రేపినట్లు ఉంటుంది. ఇదే ఇతనితో సమస్య. మళ్ళీ భారత కవుల శృంగార వర్ణన చాలగొప్పదని సోదాహరణంగా, చక్కగా చెప్పారు.

సాంఘిక విమర్శ :

పింగళి సూరన కళాపూర్ణోదయ ప్రభావతీ ప్రద్యుమ్న గ్రంథాలలోని కవితాగుణాలను వెలార్చుటయే కాక సాంఘిక విమర్శకూడా అత్యంత సముంజసంగా చేశారు. ఇతడు భావనాబలం గల గొప్ప మేధావి. సర్వస్వతంత్రుడు. ఈతని ధోరణిలో దాపరికమనే పదార్థమే లేదు.

దోషము లెత్తి చూపుట :

సూరన డా॥ రెడ్డిగారికి అభిమాన కవియైనా అతని కావ్యాలలోని సుగుణ విశేషములతో పాటుస్ఖాలిత్యాలను కూడా నిష్కర్షగా చూపించారు. ఇతని నిశిత నిష్పాక్షిక దృష్టికి ఇదే ప్రబల నిదర్శనం.

విమర్శన అన గుణదోషాల నిరూపణమే కదా ? సృష్టిలో సర్వగుణాలంకారుడైన మనుష్యుడు గాని, కవి సృష్టిలో సర్వగుణాలంకార శోభితమైన కావ్యం గాని ఉండదు. కాళిదాసు కావ్యాలలో కూడా అచ్చటచ్చట దోసగులున్నట్లు పండితులు చెబుతుంటారు.

కళాపూర్ణోదయముకన్న ప్రభావతీ ప్రద్యుమ్నము అల్పమని డా॥ రెడ్డి సహేతుకంగా, సోదాహరణంగా నిరూపించారు.

పింగళి సూరన కావ్యాలపై డా॥ రెడ్డిగారికి పూర్వం శ్రీ దక్షిణామూర్తి (1892), శ్రీ వింజమూర్తి రంగాచార్యులు (1914) మొదలగు వారు విమర్శలు వ్రాసి ఉన్నారు. ఆ విమర్శకుల పరిశీలనా చక్షువులకు గోచరము కాని సమస్య లనేకం డా॥ రెడ్డి కారణ విమర్శదృష్టికి గోచ

రించాయి. వీరికి పూర్వం విమర్శకులు పింగళి సూరన కావ్య సౌధం చుట్టూ తిరిగిరే కాని, లోని రస జగత్తును చూడలేదు.

వర్ణనలు, అలంకారాలు, శైలి, శబ్ద ప్రయోగములు మొదలైన అంశములను వారు వేరుగా దర్శించిరే కాని అవి కావ్యములందెట్లు పొందుపడి ఉన్నవో, ఆ కావ్యముల సౌందర్యానికి అవి యెట్లు ఉద్దీపకములుగా ఉన్నవో పరికింపలేదు. ఆ లోపమును డా॥ కట్టమంచి తీర్చి సమగ్రసంపూర్ణమైన విమర్శ గ్రంథమును సంతరించి ఆంధ్రులకు ఇచ్చారు.

డా॥ రామలింగా రెడ్డి విశేషలోక జ్ఞాన సంపన్నుడు. బాలశిక్ష మొదలుకొని:భారతం వరకు గల గ్రంథాలన్నింటినీ సవిమర్శన దృష్టితో చదివిన ప్రతిభాశాలి. విదేశాలకు వెళ్ళి, పాశ్చాత్యుల ఆచారవ్యవహారాలను, జీవిత విధానాలను బాగా అర్థం చేసుకొన్న సహృదయులు. ఒకరిని అర్థం చేసుకుని వారిలోని, సంస్కృతిని గ్రహించి తమసంస్కృతిని పెంపొందజేసుకునే వారే నిజమైన సంస్కృతివరులు గదా !

డా॥ కట్టమంచి సత్యమని తోచిన వానిని వెనుదీయకుండ ఖచ్చితంగా చెప్పు స్వభావం కలవా.

ఈ విమర్శన గ్రంథంలో స్థూలంగా ఈ శీర్షికలు చూస్తాం. 1. భావనాశక్తి 2. సుఖము-చమత్కారము 3. అలంకారములు అప్రయత్నంగా రావాలి 4. భావ సహజసుందరంగా ఉండాలి 6. శృంగార వర్ణన నగ్నంగా ఉండకూడదు 6. పాశ్చాత్య శృంగారవర్ణనలలోని మంచి లక్షణాలు 7. భారత కవుల శృంగారవర్ణనలలోని గొప్పతనం 8. కళాపూర్ణోదయ ప్రభావతి ప్రద్యుమ్న ప్రబంధాలలోని గొప్పతనాలు.

ముఖ్యంగా సూరనలోని గొప్ప ప్రతిభను వెలార్చిన విమర్శకాగ్రేసరులలో ఇతను మొదటి వాడని చెప్పాలి. హేతువాద దృష్టి గల మా వంటి పాఠకులకు ఈ పుస్తకం సర్వ విధాలా ఆదర్శమైంది.

Office of the Curator
14 FEB 1995
Madras-600 005
Govt. Oriental Manuscripts Library